
# మనసులోని మర్మము



పాలడుగ వెంకటేశ్వరరావు

రోజూ తెల్లవారకుండానే నిద్ర లేచి, తలుపేసుకోమని భార్యకి చెప్పి, ఓపిక ఉన్నంత వరకూ బయట నడచి వస్తారు శేఖరం శరీరానికి బాగా చెమట్లు పట్టి అలిసిపోయి తిరిగి యిల్లు చేరుతారు. అప్పుడె తూర్పు దిక్కున ఆకాశంలో తెలి రేకలు వ్యాపిస్తూ వుంటాయి దంత ధావనం, స్నానాదికాలు ముగించేసరికి భార్య పూజగదిని శుభ్రం చేసి, శేఖరంగారి పూజకి అన్నీ అమరుస్తుంది. సుమారు ఓ గంట పాటు పూజా కార్యక్రమంలో నిమగ్నులయి వుంటారు శేఖరంగారు పూజ నుంచి లేచే సరికి, ఓ గ్లాసుడు గోరువెచ్చటి పాలు సిద్ధంగా వుంటాయి అవి తాగి తృప్తిగా త్రేన్చి, కాస్సేపు 'గీతా పారాయణం' చేస్తారు

'ఇదంతా నాది. వీళ్ళు నావాళ్ళు' అనుకుని మురిసిపోవటం, తపించటం, పెంచుకున్న ఆశలు వమ్మయితే కృంగిపోవటం కేవలం భ్రమ. ఈ భ్రమనించి బయట పడటం అంత సులభంగాదు ఎక్కడికక్కడ జారుడు కొండలు ఎదురయి మనిషిని మరల లౌకిక ప్రపంచపు లోయలలో పడవేస్తాయి ఒకసారి క్రిందికి జారితే సాలె గూడులో చిక్కుకోవటం జరుగుతుంది ఆ బంధాల్ని ఛేదించుకుని బయటపడటానికి మరల బ్రహ్మప్రయత్నం అవసరమవుతుంది— శేఖరంగారి ఆలోచనలు ఇటీవల ఈరకంగా రూపుదాలుస్తున్నాయి, వానప్రస్థపు పొలిమేరలలో అడుగుపెడ్తూ.

గీతని ప్రక్కనవుంచి ఆలోచనలో పడిన శేఖరంగారు ఏదో చప్పుడయితే వులిక్కిపడి ప్రక్కకి తిరిగిచూసారు.

తడబడుతున్న బుల్లి అడుగులతో కృష్ణుడు శేఖరంగార్ని సమీపిస్తున్నాడు. ఎర్రగా బూరిబుగ్గలు గిరజాలు తిరిగిన నల్లని వొత్తుజుత్తు. తెల్లని పెద్ద పెద్ద కళ్ళు తొనలుకట్టిన బుజ్జిబొళ్ళు చిట్టి చేతులకి బంగారు మురుగులు. నడుంపైకి ఎగబాకుకుపోయిన జుబ్బా చేతులు ఆడిస్తూ దగ్గరికివచ్చి శేఖరంగారి కాళ్ళుచుట్టేసేడు కృష్ణుడు

ముసలావిడ లోపల ఎక్కడో పన్లు చూసుకుంటున్నట్లు వుంది. ఒకసారి అటూ ఇటూ చూసి కృష్ణుణ్ని అమాంతం చేతు

# మనసులోని మర్మము

శ్లోకి తీసుకుని బుగ్గలు ముద్దుపెట్టు కున్నారు శేఖంగారు వాడు కంగారుపడి బిత్తరపోయి ఒక్కక్షణం ఆయన్ని పరీక్షగా చూసాడు.

'ఏరా! కన్నా! బొమ్మ ఏది? వెతుక్కుం టున్నావా?' అన్నారు శేఖరంగారు నవ్వుతూ ఆయన మనసు ఆనంద పరిప్లావిత మయింది కళ్ళలో మెరుపులు తొంగి చూసేయి. కృష్ణుడు చిన్నగానవ్వి ఆయన మీసాలు పట్టుకుని లాగేడు

'అరి భడవా? కొంటెపన్లు చేస్తున్నావా? ఉండు, నిన్నూ' అంటూ కృష్ణుడ్ని కావిలించుకుని పరిష్వంగ సుఖం అనుభవించేరు శేఖరంగారు

ఇంట్లోనించి ముసలావిడ పిలుస్తోంది. 'కృష్ణయ్యా! ఎక్కడికి వెళ్ళేవు? ఇల్లాగా తాతగారు చదువుకుంటున్నారు వారికి చికాకు తెప్పించి కోపం తెప్పించకు ఆయన అసలే నిత్యాగ్నిహోత్రులు ఆ ఆగ్రహానికి గురయితే శపిస్తారు' ముసలావిడ ఆ మాటలు అంటూ ఆ గదిలోకి వస్తూవుండటం తోట్టేల చప్పుడయింది

శేఖరం గాభరాపడి కృష్ణుడ్ని కింద దించి, గీత చేతిలోకి తీసుకున్నారు

'ఎదురుగావున్న భగవత్స్వరూపుణ్ని వాదని, భగవద్గీతలో ఏం చదువుకుంటున్నా రండీ?' కృష్ణుడ్ని చంకన వేసుకుని శేఖరం గార్ని నిష్ఠురంగా చూసింది, ఆవిడ

'మిమ్మల్నే'

'అబ్బ ఏమిటి? చదువుకుంటుంటే భంగం కలిగిస్తావు?!' విసుగ్గా చూశారు శేఖరం

'గోపాలకృష్ణుడు మిమ్మల్ని పిలు స్తున్నాడు'

'అదుగో అందుకేగా, గీతాపారాయణలో పడ్డాను'

'అబ్బ అదిగాదండీ, ఆ కృష్ణుడి సంగతి కాదండీ నేచెప్తూంట మనచంటి కృష్ణుడు, వీడు ఇందాక ఏంచేసేడో చెప్పనా?'

'' .. ... .. '

'మాట్లాడరేం?'

'చెప్పరాదా? వింటున్నాగాదా' విసుగు నటించారు శేఖరంగారు

'ఈ ఉదయం మీకోసమని పాల గ్లాసులో పోసివుంచి పాయిమీద అత్తెసరు పెట్టాను ఇంకా మీ పూజ అవలేదు ఇంతలోనే ఎక్క డ్నించవచ్చాడోగాని కంటెతండ్రి నా వీపు మీదపడ్డాడు పడి పకపకమని నవ్వాడు మూతి పాలవాసన వేస్తుందేమిటి చెప్మా అని చూద్దునుగదా, మీ పాలగ్లాసు ఖాళీ! విన్నారా ఈ భడవపన్లు' ముచ్చటగా చెప్పుకుపోతూంది ముసలావిడ

శేఖరంగారు మొహం చిట్లించారు

'ఇదుగో నువ్వు లేనిపోనివి వూహించు కుని కొత్త సంకెళ్ళు తగిలించుకుంటు న్నావు గీతలో కృష్ణపరమాత్మ ఏం చెప్పేడో విన్నావా? ఆత్మశరీరాన్ని ఆశ్ర హించుకున్నంతసేపూ మాయలోపడి కొట్టు మిట్టాడుతుంది ఈ మాయని ఛేదించి నప్పడె మనిషి జ్ఞాని అయేది.'


'అవన్నీ నాకు అర్థం కావులెండి నాకు పనుంది నేను వెళ్తున్నా' అంటూ ఆవిడ లోపలికి వెళ్ళింది, కృష్ణుడ్ని ముద్దు లాడుతూ పాతజ్ఞాపకాలు గుండెల్లో మననం అయి శేఖరంగారి మనసు చికా కయింది. ఏకాగ్రత కుదరలేదు లేచి నిల బడి, చేతికర్ర తీసుకుని గుమ్మందాటారు.

'ఇదుగో నే అలా వెళ్తున్నా తలు పేసుకో' అని వీధిలోకి వచ్చారు బిడ్డలు బిడ్డలు అని ఆత్రపడటమేగాని, ఈబిడ్డలు తప్ప తలకెత్తేది ఏముంది? లేక లేక కలి గిన సుందరాన్ని ప్రాణంతో సమంగా పెంచు కున్నారు శేఖరం చిన్నతనంనుంచి అల్లారు ముద్దుగా పెంచుకుని, ఆ కొడుకులోనే ఆశలన్నీ నిల్పుకుని బ్రతికారు మంచి చదు వులు చెప్పించి ప్రయోజకుణ్ని చేసారు. కొడుకు సుందరం బుద్ధిమంతుడు — తన మాట జవదాటడని మురిసిపోయారు మంచి వుద్యోగం సంపాదించుకుని సుందరం సంపా దనపరుడయాడని ఆనందంతో ఉబ్బితబ్బి బ్బయ్యారు ఏ తండ్రయినా అంతకన్న ఏం కోరుకుంటాడు?!

ఇక తన శేషజీవితం కొడుకు చల్లని నీడలో గడిచిపోవటంకన్నా కావల్సిందేమిటని పొంగిపోయాడు 'పెన్షను డబ్బులు' తమ ఇద్దరికీ చాలవని కాదు అసలు తన జీవి తంలో డబ్బుకి ఏలోటూ లేదు అందుకే దానికి తను ఏనాడూ ప్రాధాన్యత ఇవ్వలేదు

సుందరం అనుకన్న విధంగా ఎదిగి వచ్చాడు ఇక వాడికి ఓ మంచి అమ్మాయిని చూసి ముడిపెట్టేసి, చల్లగా సంసారంచేసు కుంటూంటే తృప్తిగా చూసుకుని, మను మలతో, మనుమరాళ్ళతో తనూ ఒక పసి వాడయి ఆడుకోవాలని కోరుకుంది తన ముసలి మనస్సు

అయితే, అన్నీ అనుకున్నట్టు జరిగితే– జీవితం నిడుపైన నున్నని సిమెంటు రోడ్డు మీద సాగిపోయిన బండీ అయితే—ఇక విశేషం ఏముంది? కేవలం, ప్రేమ, ఆప్యా యతలతోనే నిండివున్న బ్రతుకుబండి కుదుదుడుకులు, ఎత్తువల్లాలు ఎదురవక, వాట్ని అధిగమించకపోతే సంపూర్ణత లోపించి పేలవంగానే నడిచినట్లనిపిస్తుంది



దేమో!

మనిషి అందుకే కొత్త సమస్యలు కోరి తెచ్చిపెట్టుకుని ఆనందాన్ని కప్పేసిన వ్యథా పూరితమయిన అనుభూతుల్ని చేదు మాత్రల్లా మింగే పరిస్థితి ఏర్పరచు కుంటాడేమో! ఎదురుదెబ్బలు తగిలినప్పుడే మనిషికి జీవితం గురించిన జిజ్ఞాస తల ఎత్తుతుంది, కడుపునిండా తిండి వున్న జీవుడు అజీర్తితో మెలికలు తిరిగే బాధలో కొట్టుమిట్టాడే క్షణాల్లోనే భగవంతుణ్ని తలపుకు తెచ్చుకున్నట్లు

సుందరం మంచివాడే.

అయితే అతనికి మొండితనం జాస్తి. అసలు ఆ గుణం తననుంచే సుందరానికి సంక్రమించిందని భార్య ఆరోపణ తన లోపాలు తనూ తెలుసుకో ప్రయత్నిస్తున్నాడు గనుక ఆ ఆరోపణ గట్టిగా ఖండించలేడు తను

తరాల అంతరాల గురించి తనకీ తెలుసు ఆలోచనల్లో, ఆలోకనల్లో తరానికీ తరానికీ మధ్యన వైవిధ్యం తప్పదు క్షణ క్షణానికీ మార్పులు సంతరించుకోవటం ఈ కాలగతికి గల వైలక్షణ్యం అయితే ఈ మార్పు తప్పనిసరిగా సంఘర్షణని తెచ్చిపెట్టాల్సిన అవసరం లేదు ఆ విశ్వాసం తను సుందరంమీద నిల్పుకున్నాడు తను అతన్నుంచి సేవాశుశ్రూషలు, భక్తి తత్పరతలు ఆశించలేదు కొడుకుగా సుందరానికి తన గౌరవాన్ని, తన ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టవలసిన బాధ్యత వుందని మాత్రమే నమ్మాడు తను అయితే ఆ నమ్మకాన్ని వమ్ముచేసి, తన ఇష్టంవచ్చిన రీతిలో తన జీవితాన్ని మలుచుకుని సాహసంతో తండ్రినే ఎదిరించగలవాడయ్యాడు సుందరం

అటువంటి పరిస్థితిలోనే బంధనాల్ని తెంచుకునే ఉద్వేగాలకి మనిషి మనస్సులో పునాదులు పడేది చివరిక్షణాల్లో అయినా తన తప్పు గ్రహించి సుందరం దారికి రాక పోతాడా అని ఆశపడి తాపత్రయం చెందింది తన మునలి మనస్సు అదేం జరగలేదు. అందుకే తను సుందరాన్ని విదిలించి సాపేక్ష సదృశంగా మారిపోయాడు

'ఇక మనం ఒకరికొకరం ఏమీకాము తిరిగి నువ్వు ఈ గడప తొక్క అవసరం లేదు. నీకు నేను ఏమీకాను అను





# పుష్టిగల ఆహారం ముఖ్యం

## —పిల్లలకు, పెద్దలకు సదానందదాయకం!

మీరు తీసుకునే ఆహారానికి నిండుదనాన్ని ఇస్తుంది ఆల్బి సాంగ్! కాల్షియం ఫాస్ఫేట్లు విటమినులు ఇంకా అవసరమైన పుష్టికర పదార్థాలు మాత్రమేగాక శక్తివంతమైన భారతీయ ఓషధులతో పరిపూర్ణమైనది ఆల్బి-సాంగ్! చక్కని ఆరోగ్యాన్ని ఇచ్చే ఆదర్శప్రాయమైన టానిక్! ఎదిగే పిల్లలకు, పిల్లల తల్లులకు వయసు మళ్లిన పెద్దలకు కుటుంబాలలోని అందరికీ అత్యవసరమైన టానిక్!

మీరు నిత్యం తినుకునే ఆహారాన్ని శక్తివంతంచేసి, జీర్ణశక్తిని ఎక్కువ చేస్తుంది ఆల్బి సాంగ్! ఆహార పదార్థాన్ని వంటికి పట్టేటట్లు చేస్తుంది! వథాం అత్రిక్తతను తగ్గిస్తుంది కూడా!

చూర్ణంగాను, బిళ్లలుగాను లభిస్తుంది ఆల్బి-సాంగ్ బిళ్లలు చక్కెర లేనివి గనుక, మధుమేహ రోగులు కూడా నిర్భయంగా సేవించవచ్చును.

జె. & జె. డిషేన్
హైదరాబాద్



ఆల్బి-సాంగ్

కుటుంబంలో అందరికీ విశేషమైన ఆరోగ్యం ఇస్తుంది



## తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు కానీ మా "కేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధిపరచును లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు లాభంలేకున్న డబ్బు వాపసు ధర రు 10/—

Prem Trading Co (V N)
P O Katri Sarai (Gaya)



## దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము, స్వప్నప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము, (దమ్ము), శోథ నొప్పి, చెవుడు, కడుపునొప్పి, కుష్టు, చర్మ వ్యాధులకు పోస్టలు ద్వారా వాడా వైద్యము చేయబడును

శ్రీ బాలాజీ వైద్యశాల. డా పి కుమారస్వామి దేవర ...రోడ్, తెనాలి ఫోన్ 551
బ్రాంచి 9—డ, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17




పంటాచేసి యేడాదే ఇంతలోనే ఆరు పళ్లు వచ్చేశాయి ఎంతో సరదాగా వున్నాడు ఆరోగ్య సూచకమైన ఆకలి గాఢ నిద్రపోతాడు, కాని కడుపునొప్పా? అది తగ్గటం ఎంతో సేపు కాదులెండి బేబీటోన్ గ్రైప్ మిక్శ్చర్‌కు ధన్యవాదాలు

స్టాకిస్టు (ABC) వారి ఉత్పత్తి
అమర్‌శోభ పోస్టు బాక్సు 518, మద్రాసు 3
పోస్టు బాక్సు 16460 బొంబాయి 16

# మనసులోని మర్మమం

కుంటే, గడపదాటి వెళ్ళు' అని ఖండితంగా శాసించాడు తను

ముసలావిడ నెత్తీనోరూ మొత్తుకుంది. అటు కొడుకుని, ఇటు భర్తని ఎవర్నీ ఒప్పించలేక దిగాలుపడి కళ్లనీళ్లు కళ్లలోనే క్రుక్కుకుని నీర్సపడి పోయింది

'అదికాదు నాన్నగారూ! మీరు సరేనంటే మీ కోడల్ని మన ఇంటికే తీసుకువస్తాను అందరం కలిసేవుందాము. మీరు ఆవేశపడక శాంతంగా ఆలోచించండి ఈ వయసులో మీరు ఒంటరిగా వుండటం కష్టం' అని నచ్చచెప్పబోయాడు సుందరం

తను ఆవేశంలో వూగి పోయాడు.

'ఎవర్రా నా కోడలు? నామాట కాదని నువ్వు గుళ్లో పెళ్లి చేసుకున్నప్పుడే మేము నీకు లేనట్లు లెక్క అయింది అవును ఇప్పుడు నువ్వు నీ కాళ్లమీద నిలబడ్డావు. ఇప్పుడు నీకు మా అవసరంలేదు. కనకనే మమ్మల్ని అల్లా తీసిపారేసి దిక్కు మొక్కు లేనట్టు పెళ్లి చేసుకున్నావు దొంగిలాగా అసలు నాకు బిడ్డలే లేరనుకుంటాను వెళ్ళు వెళ్లిపో.' అని తరిమికొట్టాడు తను

ఆ బాధ లటువంటిది

తను ఎంత వ్యధతో ఆమాట అన్నాడో గ్రహించితే, సుందరం అప్పటికయినా చేసిన తప్పు దిద్దుకుని, మరలా తన చేతుల్లో వాలక పోతాడా? తన పనిని సమర్థించుకుంటూ, సుందరం ఎన్నోవిధాల చెప్పబోయాడు అసలు వాడు జ్ఞానం వున్న మనిషయితే అట్లా చేతగాని పన్లుచేసి దిక్కు మొక్కులేని ఆ పిల్లని కట్టుకుని తనని నవ్వులపాలుచేసేవాడా అని?

'ఆ అమ్మాయి గుణవంతురాలండీ కుందనపు బొమ్మలా వుంటుంది ఆస్తిపాస్తులు లేవన్నమాటేగాని ఏ లోటూ లేదు అసలు మీరు ఒకసారిచూస్తే మీరే గ్రహిస్తారు' అని తనకి నచ్చచెప్పబోయింది ముసలావిడ.

'ఇప్పుడు అంతా అయిపోయాక ఇక నేను చూసి గ్రహించేదిలేదు ఇదుగో! నువ్వా వాళ్ళగడప తొక్కటానికి వీలులేదు' అని శాసించాడు తను. కష్టాలతో తన వయసు దీనంగా చూడటం తప్ప ఏం చెయ్యలేక పోయింది ఆ పిచ్చి ఇల్లాలు, మొదట్నించి తన ధాష్టీకాని కలవాటు పడిందవటం వల్ల ఉన్నవూళ్ళోనే వేరు కాపురంపెట్టి ఉద్యోగం వెలిగిస్తున్నాడు సుందరం. ఎప్పుడయినా కాకతాళీయంగా ఎదురుపడినా తల వంచుకుపోతాడు తన తీక్షణమయిన చూపులకి అపచారంచేసి దోషిఅయిన సుందరం తట్టుకుని నిలబడలేడు

విరక్తితో అనుబంధాల్ని తెంచుకున్నాడు తను అందుకు తనూ కుమిలిపోక తప్పలేదు కోరికల్ని పెంచుకున్న మనస్సు నిరాశ చెందినప్పుడు వేదన భరించక తప్పదు. ఒకనాడు చిలవలు పలవలుగా పచ్చగా విస్తరించిన వృక్షం, వయసుతో పండి ఆకులు రాల్చవలసిన తరుణంలో మోడుగా నిలవక తప్పలేదు. ఆ వ్యధ విరక్తిగా మారి గీతా పారాయణమే శరణ్యమయింది తనకి.

బ్రతుకు అంతిమదశలో ప్రవేశించాక చివరి గడియల్ని ఒద్దనుకున్నా వెళ్ళమార్చక తప్పదు దేనికయినా కాలం కలిసిరావాలి అంతవరకూ నిరీక్షణ తప్పదు. ఆ నిరీక్షణలోనే ఏండ్లూ, పూండ్లూ గడిచినా ఆశ్చర్యం లేదు తను మోడుగా మారి ఏండ్లు గడిచిపోయాయి.

ఒకరోజున ముసలావిడ కృష్ణుడ్ని చంకలో వేసుకుని తనదగ్గరికి వచ్చింది.

'ఎవరీ బుడుతడు?' అని తను అడుగనవసరం లేకుండానే తనే చెప్పింది. 'పక్కింటి శాస్త్రులుగారి మనవడు. పిల్లతో కూతురు వేగలేకపోతూందని శాస్త్రులుగారి భార్య పిడ్ని తీసుకొచ్చి పెంచుతూంది ఎంతముద్దులు మూటగడుతున్నాడో చూసారా?' అంది

తను వాడ్ని తీక్షణంగా చూసాడు

ఆ క్రూరవేధవ తనని వెక్కిరించినట్లు నవ్వాడు అప్రయత్నంగానే తన గుండెల్లో మమత పొంగింది ఈ వయసులో ఒకరిలో అనుబంధాల్ని పెంచుకోటం తనకి ఇష్టంలేదు అయితే ఆవిడ ముచ్చట ఆవిడది. అంతా సరిగా వుండివుంటే స్వంత మనవణ్ణే చంకనేసుకుని తిరగాల్సిన రోజులు పోన్లే ఆమాత్రం ఆనందం ఆవిడకి కూడదని శాసించి తనెందుకు మూడక్కడవాలి? వసివాడు భగవంతుడితో సమానం

అంటూనా

—అనుకుని తను ఏమీ అనలేదు

కృష్ణుడు అస్తమానం తమ ఇంట్లోనే వుంటాడు కూతురు బాధ చూడలేక వాడ్ని తీసుకొచ్చిందిగాని శాస్త్రులుగారి భార్యకి వాడ్ని పెంచే ఓపికా వాడి అల్లరి భరించే శక్తీ వున్నట్టులేదు. ఇంకా గడితేర వలసిన స్వయం సంతానమే ఆవిడకి బోలెడు వుంది. ఏనాటి అనుబంధమోగాని కృష్ణుడు తన ఇంటి మరోమనిషి అయిపోయాడు కృష్ణుడు వచ్చాక ముసలావిడ మొహంలో కళ వచ్చింది వాడివలన రోజంతా ఆవిడకి వ్యాపకం ఏర్పడింది వాడూ బొంగరంలా ఇల్లంతా కలియదిరుగుతూ అందకుండా ఆవిడ్ని వేపుకుతినేవాడు తనూ, ఎంతగా మూతి ముడుచుకుని కూర్చున్నా, తనదగ్గరకే వచ్చి అల్లరిచేసేవాడు తను పైపైన విసుక్కున్నా ఏం లెక్కచేసేవాడు గాదువాడు

తను ఎంత కాదనుకున్నా, కృష్ణుడిమీద ఆప్యాయత పెంచుకోలేకుండా వుండలేకపోయాడు— ఎంత తర్కించీ అందుకుగల కారణాన్ని విశ్లేషించలేకపోయాడు చిత్రం! తను తిరిగి మాయలోనే పడుతున్నాడా!?

కాదు. ఎంతమాత్రం కాదు అసలు తనకీ వాడికీ ఏం సంబంధం లేదు పసివాడు, అని కృష్ణుడిమీద వాత్సల్యం మాత్రం చూపిస్తాడు తను అదీ ఎవరికీ తెలియకుండా! ఆ మాత్రం చేత తన ధ్యేయం ఏమాత్రం భంగపడలేదు

ఆలోచనల్లోపడి సెంటరుదాకా వచ్చేసరికి అలిసిపోయారు శేఖరం

జనం కోలాహలంగా వస్తూ పోతూ వున్నారు సైకిళ్ళు, రిక్షాలు పోతూ వున్నయ్

ఆలోచనల్నుంచి బయటపడిన శేఖరంగారు 'ఏమండోయి, శేఖరంగారు! ఈవేళప్పుడు ఏమిటిలా దయచేసారు' అన్న శాస్త్రులుగారి పలకరింపుతో వర్తమానంలోకి వచ్చారు

'ఏమంటున్నాడు, మా మనవడు? వాడు అసలు మాదగ్గరకే రాడండీ? మీ ఇంట్లోనే బాగా మాలిమి అయినట్లున్నాడు' అంటూ శాస్త్రులుగారు శేఖరాన్ని అనుసరించారు

చిర్నవ్వు నవ్వుతూ ఆయన మాటలకి వూకొడుతూ తిరుగుమొహం పట్టారు

# మనసులోని మర్మమేమి

శేఖరం శాస్త్రులు తన సంసారం విషయాలు, పిల్లల చదువులు, ఈతిబాధలు ఏకరువుపెడుతున్నారు

'అంతే నాయనా! శాస్త్రీ ఈ జీవుడు ప్రపంచంలోపడి కోరి లంపటాల్ని తగిలించుకున్నాక మాయామోహంలో, వలలో చిక్కిన పక్షిలా, తన్నుకులాడక తప్పదు' అని లోలోనే అనుకుని నవ్వుకున్నారు శేఖరం

ఉన్నట్టుండి శాస్త్రి విషయంమార్చారు

'నేను ఒకమాట చెపుతాను. తమరు కోపగించుకోనంటే' అన్నారు.

'చెప్పు శాస్త్రీ కోపగించుకోన్లే.'

'మీ అబ్బాయి సుందరం ఈమధ్య చాల చిక్కిపోయాడు మనిషిలో వుత్సాహమే లేదు ఏమిటయ్యా అంటే మాట్లాడడు చివరికి నేను బలవంతంచేసి మొన్న నిలదీసాను అతను మీ గురించి బెంగపెట్టుకున్నాడు పశ్చాత్తాపంతో కుమిలిపోతున్నట్లు పించేడు మిమ్మల్ని, తల్లినీ చూసి మాట్లాడాలని అతను తపించిపోతున్నట్లు నా కన్పించింది.'

'శాస్త్రీ ఇదంతా మాయయ్యా మహానుభావా! తండ్రి కొడుకు, తల్లిబిడ్డ అంతా భ్రమ ఈ భ్రమలన్నీ త్రెంచేసుకున్న నాలో మరలా నువ్వు భ్రమ కలిగిస్తున్నావు అయితే నా నిర్ణయం మారదు అంతే!' ఖండితంగా అన్నారు శేఖరం.

'అవుననుకోండి ఎంతయినా కన్నబిడ్డ గదా! ప్రేగు సంబంధం తెంచుకుంటే పోయేదా? ఆలోచించండి పాపం మీకోడలు ఆమధ్యన జబ్బుపడిందట అన్నిటికీ సుందరం ఒక్కడూ అయి అల్లాడిపోయేడు అతనికి మీ అండవుంటే అల్లా గతిలేనట్లు అతను అవస్థపడాల్సిన అవసరం ఏమిటి?'

'అవును ఎవరి కర్మకు ఎవరుకర్తలు? అనుభవించనీ' శాస్త్రికి కనపడకుండా వుబికిన కన్నీరు తుడుచుకున్నారు శేఖరం, గుండెల్లో పొంగిన మమతని ఆనాగ్రదొక్కి

'పట్టుదలల్ని కొన్ని సమయాల్లో సడలించాలి ఏదో మీకు భయపడి సుందరం అల్లా చేసాడుగాని మీ కోడలు వుత్తమురాలు. నాకు తెల్సు మచ్చలేని వంశం వాళ్ళది'

'ఈ వంశాలు ఎవర్ని వుద్ధరించను శాస్త్రీ?'

'శేఖరంగారూ! అట్లా అనొద్దు ఆలోచించండి ఎరువూ లంటే వాళ్ళు కొడుకునీ కోడల్ని తీసుకొచ్చి మీ కాళ్ళ మీద పడేస్తాను క్షమించగల గొప్పగుణం మీలోవుందని నాకు తెల్సు. అభిమానం దెబ్బతిని మీరు అలా అయారు అది వాళ్ళూ గుర్తించారు అంతకంటె మీకుమాత్రం కావలసిందేముంది? కన్నకొడుకుమీద కత్తి కట్టకండి ఇక!'

'ఇప్పుడు నాకు ఏ అభిమానాలూ, దురభిమానాలు లేవు శాస్త్రీ నేను అన్నిటినీ తెంచుకుని ఏండ్లు గడచిపోయ్యాయి.' అని సంభాషణ త్రుంచేసారు శేఖరం

ఇళ్ళు దగ్గరపడ్డాయి శాస్త్రి సెలవు తీసుకుని తన ఇంట్లోకి వెళ్ళిపోయాడు. చీకిరిబాకిరిగా వున్న సంసారంమీద శాస్త్రికి ఇంకా ఎంతో భ్రమ

ఇంట్లోకి వచ్చి మంచినీళ్ళు తాగి వుస్సురంటూ పడక్కుర్చీలో నడుం వాల్చేరు శేఖరం

ఇంట్లో సందడి లేదు కడుపులో కామేశ్వరావు అల్లరి చేస్తున్నాడు అపరాహ్నమయింది

కృష్ణుడు ఏమయాడు? నిద్ర పోతున్నాడా?

ఆవిడ ఏమయింది?

పమిటచెంగు తుడ్చుకుంటూ ముసలావిడ వచ్చింది ఆవిడ కనులు వుబ్బివున్నాయి— ఏడ్చినట్లు ఎర్రగా వున్నాయి

'ఏమిటి? అలా వున్నావు?' అడిగారు శేఖరం 'మీరు అలా బయటికి వెళ్ళాక ఉన్నట్టుండి నా కృష్ణుడికి జ్వరం వచ్చింది. మూసిన కన్ను తెరవకుండా పడివున్నాడు, తండ్రి' అంది

'కృష్ణుడికి జ్వరమా? ఏడీ? కృష్ణుడు ఎక్కడ?' తత్తరపడి చలించిపోయారు శేఖరం

'వెంటనే వచ్చి, శాస్త్రిగారి భార్య తీసుకు వెళ్ళింది కృష్ణుణ్ని వాళ్ళ అమ్మా వాళ్ళది'

'మళ్ళీ అక్కడికి ఎందుకు? డాక్టర్ని తీసుకొచ్చె వాడ్నిగా'

'మనకెందుకు లెండి అనంటి చెప్తే మీరు కోపగించుకుంటారని.'

'నేనంత కఠినుడ్ననుకున్నావా? అంతేనా

తిన్నర్థం చేసుకున్నది ?

ఆవిడ మౌనంగా వుండిపోయింది. కాసే పయ్యాక లోపలికి వెళ్ళి తిరిగి వచ్చి,

'మీకు భోజనం వడ్డించాను. లేవండి.' అంది కళ్ళు తుడ్చుకుంటూ.

కాళ్ళు కడుక్కుని పీటమీద కూర్చుని చిత్రంగా చూసారు శేఖరం.

'అదేమిటి ? నువ్వు పెట్టుకోలేదేమిటి?'

'నాకు వద్దులెండి. ఆకలిగా లేదు. మనస్సు సరిగాలేదు.'

ఆవిడ దగ్గర కూర్చుని వడ్డించింది. శేఖరం మనస్ఫూర్తిగా అన్నం తినలేక పోయారు. కాసేపు చేతులు అటూ ఇటూ పళ్ళెంలో కెలికి లేచి పోయారు, పళ్ళెంలో నీళ్ళుబోసి.

'అదేమిటి ? అల్లా లేచిపోయారు ? సరిగా తిననేలేదు !'

'ఏంలేదు నాకూ ఆకలిగా లేదు.' అన్నారు శేఖరం.

రోజంతా శేఖరం మనస్సు చికాకుగా వుండింది. కాలుచేతులు పడిపోయినట్లు అన్పించింది. కాలుగాలిన పిల్లిలా తిరిగారు. రోజూ మధ్యాహ్నంపూట తీసే కునుకు కళ్ళమీదికి రానే లేదు. మనసును ఉగ్గ పట్టుకుని ఆ విషయాన్ని విస్మరించాలని ప్రయత్నించారు, శేఖరం. కాని, సాయం

# మనసులోని మర్మము

త్రానికల్లా విగ్రహం పట్టు సడలింది. భార్యని పిలిచి ప్రయత్నమీంద అన్నారు. 'ఇదుగో, శాస్త్రిగారింటికి వెళ్ళివద్దాంరా.'

'ఎందుకు ?'

శేఖరం తత్తరపాటు నణచుకుని సిగ్గు పడ్డారు. కాసేపు వూరుకుని అతిప్రయత్నం మీద అన్నారు. 'కృష్ణుణ్ని చూసి వద్దాం.'

'మరి !?'

'శాస్త్రిగారి బంధు వొకాయన డాక్టరు వున్నార్ట. కృష్ణుడు వాళ్ళింటి దగ్గర వున్నాడు.'

'అయితే అక్కడికే వెళ్దాం.'


'వద్దులెండి. నే రాలేను. నడిచే ఓపిక లేదు.'

'పోనీ, రిక్షామీద వెళ్దాము, పిల్చుకు రానా ?'

'ఆ రిక్షాలు ఎక్కి నా నడుం పట్టుం దండి.'

శేఖరం విసుక్కున్నారు. బతిమాలు న్నట్లు చూసారు.

'ప్రతిదానికి కాదంటావు. మరేం చేద్దా మని ? నీకు హృదయం లేదూ? వాడ్ని ఇన్నాళ్ళా పెంచిన చేతులేనా నీవి ? పసి వాడని జాలి అయినా లేదా ?'




'తీవుసు. అసలు మనకి వాడు ఏమవు తాడని ? కొడుకు బిడ్డా ఏమన్నానా ? వాడేమయిపోతే మనకెందుకు ? మనం ఎందుకు తాపత్రయం పడాలి అనవసరంగా, 'పరాయమ్మ కన్నబిడ్డ.' నిదానంగా మాటలు వదలింది. 'అట్లా అనొద్దు.' అట్లా అనొద్దు. అని గొణిగారుశేఖరం.

ఆ రాత్రంతా శేఖరానికి కంటిమీదికి కునుకు రాలేదు. సాయంత్రమూ ఇద్దరికీ అభోజనమే అయింది.

మధ్య మధ్య ముసలావిడని నిద్రలేపి 'ఇదుగో. ఈపాటికి కృష్ణుడికి నయమయి వుంటుందంటావా?' అని అడిగారు శేఖరం. కనులుమూసినా తెరిసినా కృష్ణుడే!

'అబ్బ ! వూరుకోండి' అని ఆవిడ విసుక్కుంది.

'ఇదుగో. నువ్వు మనిషివేనా? ఏ దీ ఎట్లాపడుతూంది? నీకింకా సుందరంమీద భ్రమ పోలేదు...ఆ కసితో నీ గుండె పాషాణ మయింది.'

'తనబిడ్డమీద ఏ తల్లికిమాత్రం భ్రమ వుండదు?'

'అది నీకర్మ, అయితే ఆ విషయంలో ఇంకా నీకు నామీద కోపం వుండింది.'

'ఊహూం.'

'నామీద కోపాన్ని నువ్వు ఇట్లా కృష్ణుడిమీద చూపిస్తున్నావు. ఇది నీకు తగదు పాపం చేస్తున్నావు సుమా!'

'పాపంలేదు గీపంలేదు నేనూ బంధాన్ని తెంచుకున్నాను నాబిడ్డే నాకు కానప్పుడు పరాయిఅమ్మ కన్నకొడుకుమీద నాకేమి భ్రమ ? ఇదుగో మీరు ఇంతచేసే మరలా మాయలో పడ్తున్నారు. పడుకోండి. రేపొద్దున్నే గీత చదువుకుందురుగాని.'

శేఖరం నిరుత్తరులయేరు.

'నామాట నాకే వప్పచెప్తున్నావన్నమాట. ఏమయినా సరే ఈ మాయనే, నేను మరల మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానే. వింటు న్నావా?' తీవ్రంగా అన్నారు శేఖరం.

ముసలావిడ సమాధానం చెప్పలేదు.

మర్నాడు శేఖరంగారు విలవిలలాడేరు. కాలుచేతులు ఆడలేదు గడియమీద మనసు నిలవలేదు. లైబ్రరీకి వెళ్లారు కృష్ణని పుస్తకాలు ఆకర్షించలేదు. బజార్లో తిరిగారు కాళ్ళనొప్పులు పుట్టయిగాని మనసుకి స్వాస్థ్యం చేకూరలేదు. కృష్ణుడి [illegible] [illegible] [illegible] వున్నాడు

గదా ! గుండెలు ఆందోళనతో తత్తర పడినయ్. ఇంటికి వెళ్ళటానికి మనస్సు ఒప్పలేదు.

మరేం చెయ్యటానికీ పాలుపోలేదు.

బజార్లో సుందరం ఎదురయి పలకరించ బోయేడు.

'నాన్నగారూ ?'

శేఖరంగారు చిరుబుర్రులాడేరు. సుందరానికి సిగ్గు ఎగ్గు వుందా? చిరుబుర్రులాడినా వదిలిపెట్టడేమిటి ?' 'ఎవరోయి నాన్నగారు?' అని విదల్చుకుని వచ్చేరు, శేఖరం. తిరుగు ప్రయాణంలో అప్రయత్నంగానే ఆయన కాళ్ళు శాస్త్రి గుమ్మం తొక్కేయి.

శాస్త్రి చిదానందుడిలాగే వున్నాడు !

కృష్ణుడికి జ్వరంవచ్చి, అంత జరిగినా ఆ మనిషిలో ఏమీ ఆందోళనే లేదే? చిరునవ్వులు చిందిస్తూ ఆహ్వానించి కూర్చోపెడ్తాడేమిటి? కాఫీలంటూ మర్యాదలు చేస్తాడేమిటి? అవన్నీ ఎవరికి కావాలి? ఎంతసేపూ లోకాభిరామాయణం తప్ప కృష్ణుడి విషయం ప్రస్తావించడేం? చివరికి ఆ లేక తనే అడిగారు శేఖరం.

'మన కృష్ణుడికి ఎల్లావుంది ?'

శాస్త్రి పెదివి విరిచి నవ్వేరు. ఆ నవ్వు ఒంటిమీద కారప్పొడి జల్లినట్లు అన్పించింది.

'పిల్లలదేముంది లెండి ! ఇవాళ మంచాన పడతారు. రేపటికి లేచి కూర్చుని ఆటల్లో పడ్తారు'.

'మరేం భయం లేదుగదా ! ఎప్పుడు తీసుకుని వస్తారు ?'

'ఏవో ? నేను వెళ్ళనేలేదు మరలా.'

'అదేమిటి శాస్త్రీ? ఒకసారి డాక్టరింటికి వెళ్ళి చూసివద్దాం, రారాదూ ?'

'క్షమించండి శేఖరంగారూ ! ఇప్పుడు నాకు అవసరమయిన పని వచ్చిపడింది. నేను రావటానికి వీలులేదు. కావాలంటే ఇంటిగుర్తులు చెప్తాను. చూసిరండి' అని ఆనమాలు చెప్పాడు, శాస్త్రి. గుడివీధిలో రావిచెట్టు ఇల్లుట వాడిది.

'సర్లే. సర్లే. అసలు మీరు ఏం మనుషులు అని? కృష్ణుడి గురించి ఆదుర్దాయే లేదే!'

'అవునండి స్వామీ. ఏదయినా తనదాకా రావాలి.' శాస్త్రి ముసిముసిగా నవ్వాడు.

పొంగివచ్చే ఆవేశాన్ని అణుచుకుంటూ ఇంటికొచ్చారు శేఖరం.

ఇల్లు బోసిగా అన్పించింది. కృష్ణుడు లేని ఇల్లు ఇల్లుగా అన్పించలేదు. మరల కృష్ణుడు రావాలి. ఇల్లు కళకళలాడాలి. వాడు తన చేతికర్ర తీసి దాచి తనని ఏడ్పించాలి. వాడు తనతో దెబ్బలాడి పారిపోయి ముసలామె చంక నెక్కాలి. ఈ ముసల్దానికి ఆ వెంగేలేదు. ఏం మనుషులు? పెంచిన ప్రేమలు ఏమయినట్లు?

ముసలావిడ వచ్చి అన్నం వడ్డిస్తానంది. అవసరంలేదని భీష్మించారు.

'నిన్ననల్లా అసలు సరిగా అన్నం ముట్టనేలేదు. ఈ వయసులో అలిగి అన్నం మానేస్తే నీరసం వస్తుంది. కోపతాపాల్లో శరీరాన్ని శిక్షించుతుంటే ఏం వుపయోగం?' అని గొణిగింది ముసలావిడ.

శేఖరంగారు మాట్లాడలేదు. మౌనమే శరణ్యంగా అయింది, ఆయనకి. కళ్ళు మూసుకుని, మంచం మీద పడుకుని సాయంత్రం దాకా ఆలోచించి ఒక నిశ్చయానికి వచ్చారు శేఖరం. ఏది ఏమయినా సరే ఆ డాక్టరింటికి వెళ్ళి కృష్ణుని చూడాలి. పిల్లలమీద పంతాలు పెట్టుకోవటం ఏమి పని? కృష్ణుడికి మంచి వైద్యం చేయించి, వాడ్ని తిరిగి తీసుకొచ్చేదాకా తనకి మనస్సు శాంతి లేదు.

శేఖరంగారు ఆ నిర్ణయానికి వచ్చేసరికి ప్రొద్దు బాగా దిగిపోయింది. లేచి మొహం కడుక్కుని లాల్చీవేసుకున్నారు. చేతి కర్ర తీసుకుని, 'ఇదుగో, నేను బయటికి వెళ్తున్నా' అన్నారు.

'ఎక్కడికి ప్రయాణం? మీరు అసలే నీరసంగావున్నారు!' అంది ముసలావిడ.

'మరేం ఫర్వాలేదులే. ఉపవాసం ఒంటికి మంచిదేగా. ఆ డాక్టరు ఇంటికి వెళ్ళి కృష్ణుడ్ని చూసివస్తాను' అని బయట పడ్డారు శేఖరం. 'కృష్ణుడిదగ్గరకేనా ప్రయాణం?' అని పలకరించి పీఠరుగ మీద నుంచునివున్న శాస్త్రి ఆయన్ని చూసి నవ్వారు. కోపంతో ఇటువయిపుకి మొహం తిప్పుకుని గబగబా నడిచారు శేఖరం.

అనుబంధాలు ఏర్పాడాలేగాని అవి కనపడని బంధాలుగా మారుతాయి. ఏమీ వద్దని భీష్మించిన మనస్సే మరల చిగురించి అయోమయమయిన స్థితికి లోనవుతుంది. విచిత్రమయిన ఈ పరిణామానికి సమాధానం దొరకదు.

అస్తవ్యస్తమయిన మనస్సుతో గమ్యం లేకుండా తిరిగి తిరిగి చివరకి గుడివీధికి వచ్చారు శేఖరం. రావిచెట్టువున్న ఆ ఇల్లు దూరాన కనపడటంతోనే ఉత్సాహం వుంజుకుని అటుగా అడుగులువేసారు. ఏమయితే అయిందని తెగింపుతో.

చీకటి వెలుగులు, సమ్మిళితమయి, ఆ సాయం సంధ్య ఆఖరి గడియల్లో, ఆధిక్యత కోసం పెనగులాడుతున్నాయి. చివరికి పైచేయి చీకటిదే. రావిచెట్టు ఇంటిగేటు దగ్గర రెండు నిముషాలు ఆగి తటపటాయించారు శేఖరం.

అప్పుడే ఇంటి గుమ్మంలోకి వచ్చిన ఒకస్త్రీ అడిగింది.

'ఎవరు వారు?'

'నాపేరు శేఖరం, అమ్మా. డాక్టరుగారిల్లిదేనా?' అని అడిగారు వెంటనే అప్రతిభులయ్యారు !

'నాన్నగారూ!' శేఖరం వెనుకనుంచి, సుందరం గొంతు విన్పించింది. 'రండి నాన్నగారూ ! కృష్ణుడు లోపల వున్నాడు. బాగానే ఆడుకుంటున్నాడుగాని మీగురించే గొడవచేస్తున్నాడు. రండి లోపలికి.' ఆ హఠాత్పరిణామానికి మూగవోయిన మనసుతో మరమనిషిలా సుందరం వెంట నడిచారు శేఖరం

మొద్దుబారిన మనస్సు మరి దేన్ని గురించి ఆలోచించే స్థితిలోలేదు.

సుందరం కుర్చీ తెచ్చి వాల్చాడు.

'కూర్చోండి నాన్నా' అసంకల్పితంగానే కూర్చుని వర్తమానాన్నీ, దాని వెనుకనున్న గతాన్నీగూర్చి ఆలోచించటానికి ప్రయత్నించారు శేఖరం. ఇల్లు సామాన్యంగావుంది. గోడలమీద పటాలు. జానకిరాముని ఎడబాటు భరించలేక ఆవిటెల్లిపోతున్న దశరథ చక్రవర్తి. ఆ ప్రక్కన గోకులకృష్ణుని విరహంతో తపించిపోతున్న రాధ.

విచిత్రమయిన పరిస్థితిలో తను తిరిగి అప్రయత్నంగానే గతాన్ని ఎదుర్కొంటున్నాడా ? కర్తవ్యం ఏమిటి? భగవత్స్వరూపుడుగా తను భావించిన కృష్ణుడూ తన మనవడేనా ?

'రా. లలితా ! నాన్నగారికి నాతో కలిసి నమస్కారం చెయ్యి' సుందరం.

తన పాదాల్ని అంటిన దంపతుల్ని మన స్ఫూర్తిగా ఆశీర్వదించ కుండా వుండలేక పోయారు శేఖరం. కోడలు లోపలికి వెళ్ళేక 'కృష్ణ డేడి?' పొడిగా అడిగారు శేఖరం.

'అమ్మా కృష్ణుడ్ని తీసుకురా' అన్నాడు సుందరం. కృష్ణుడ్ని చంకనేసుకుని లోపల్నుంచి, నవ్వుకుంటూ వచ్చింది ముసలామె. తాతని చూచి చేతులుచాచి మీదకిదూకాడు, కృష్ణుడు. 'తాతా' అంటూ ముద్దు మాటలతో శేఖరంగారి మీసాలతో ఆటలు మొదలు పెట్టేడు.

కోడలు తెచ్చి ఇచ్చిన నిమ్మరసం తీసుకుని కొడుకు అందించాడు.

అది పుచ్చుకుని గటగట తాగి గంభీరంగా వుండిపోయేరు శేఖరం. అదొక విపరీతమయిన అవస్థ. ఆయన గాంభీర్యాన్ని భంగించటానికి ఎవరికీ ధైర్యంలేకపోయింది.

'ఏమర్రా. మహాభారతయుద్ధంలో మొదటిఘట్టం ముగిసిందా? కురుభీష్ముల వారు అంపశయ్య ఎక్కారా? ఏంచేస్తాడులే పాపం! మనవల మీది ఆయన తీపి అంత సులభంగా ఒదుల్చుకునేదా?' అంటూవచ్చి శాస్త్రి కూర్చున్నాడు, నాటకంలో సూత్రధారిలాగా. ఆ సమయంలో, శేఖరంగారికీ భీష్ములవారే తలపుకి వచ్చారు చిత్రంగా!

మనసులోని ఈమాయ వెనకగల మర్మం ఏమిటా అన్న జిజ్ఞాస శేఖరంగార్ని ఇంకా ఒదిలిపెట్టలేదు. చెదిరిన ఆలోచనలకి పట్టుచిక్కలేదు.

మరుక్షణం అన్నీ విస్మరించి కృష్ణుడితో ఆటల్లో పడిపోయేరు పసివాడివలే శేఖరం. శాస్త్రి సుందరం ఏదో మాట్లాడుకుంటున్నారు.

లోపల్నుంచి, అత్తాకోడళ్ళు చేస్తున్న పోపు వాసనలు ఇవతలకి దూసుకువచ్చేయి. ఆకలితో గుడగుడమన్న శేఖరం ప్రేగులు, మనస్సులోగల పట్టుదలను కరిగించి సడలించేయి. ఎదురు తిరిగిన మనస్సు, బంధింపబడి పూర్తిగా లొంగిపోవటం, తిరిగి లోయల్లో పట్టం జరిగింది. గుళ్ళో గంటలు మ్రోగుతూన్నాయ్.

'మరి నేను వస్తాను, శేఖరంగారు. రేపు దర్శనం చేసుకుంటాను' అని నవ్వుతూ లేచి నిలబడిన శాస్త్రికి మౌనంగానే తల వూపి సెలవు ఇచ్చారు, శేఖరంగారు.

గురువుల ఎడల విద్యార్థులకు ఉండవలసినది కేవలం భయమేకాదు! పితృభావం. వారి బోధనలను పెడచెవిని పెట్టకండా పిల్లలు భావి జీవితంలో ఉన్నతులైతే ఆ గురువులు పొందే ఆనందం అన్ని సంపదలకన్నా వెయ్యి రెట్లు గొప్పది! అంటారు 'బడిపంతులు' రాఘవరావు -

విద్య అజ్ఞానాన్ని నశింపచేస్తుంది. అందుకే శ్రీ నందమూరి తారక రామారావు విద్యావిషయకంగా విద్యార్థులు వహించవలసిన శ్రద్ధాసక్తులు. గురుశిష్యులలో ఉండవల్సిన సత్సంబంధాలూ ప్రజలు మెచ్చేలా ప్రేక్షకులకు నచ్చేలా తెలియచేస్తారు. త్రివేణివారి 'బడిపంతులు' చిత్రంలో—

శ్రీ అంకిరెడ్డి కూర్పు బాధ్యత వహించి సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన ఈ చిత్రానికి నవయువ దర్శకులు శ్రీ పి. చంద్రశేఖరరెడ్డి, బి.ఎ. దర్శకత్వం వహించారు.

త్రివేణి ప్రొడక్షన్స్

బడిపంతులు

నిర్మాత: పి.పేర్రాజు దర్శకత్వం: పి.చంద్రశేఖరరెడ్డి బి.ఎ.



TP KS